క్లుప్తంగా

పే స్కేల్ అమలు చేయాలి



కామారెడ్డి రూరల్: ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి 2006 నుంచి పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ధర్మారెడ్డి, సాయిబాబా, హరికృష్ణ, సురేందర్, మధు, రాధిక, రజిని, సాంబాజి, రాజు, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లుండి నుంచి టోల్ ట్యాక్స్ పెంపు



భిక్కనూరు: ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి టోల్ ప్లాజా ధరలు పెరుగనున్నాయి. తేలికపాటి వాహనానికి ప్రస్తుతం రూ. 85 వసూలు చేస్తుండగా ఇక నుంచి రూ. 90, భారీ వాహనాలకు రూ. 290 నుంచి రూ 305కు పెంచినట్లు టోల్ ప్లాజా నిర్వాహకులు తెలిపారు.

పాల ఉత్పత్తులతో అధిక లాభాలు



కామారెడ్డి అర్బన్: పాల పదార్థాలు, పాల ఉత్పత్తులతో అధిక లాభాలు పొందవచ్చని స్థానిక డెయిరీ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కళాశాలలో కామారెడ్డి ప్రాంతానికి చెందిన పాడి రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. డెయిరీ టెక్నాలజీ విద్యార్థులు తయారు చేస్తున్న పాల ఉత్పత్తుల గురించి రైతులకు వివరించారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

బిచ్కుంద: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేక అధికారి, పిట్లం ఎంపీవో బ్రహ్మం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన సర్పంచులు, కార్యదర్శులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తడి, పొడి చెత్త ద్వారా తయారు చేసిన ఎరువును విక్రయించి పంచాయతీలకు ఆదాయం పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మురుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో మహిబూబ్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ కమిటి నర్సింలు బుధవారం ప్రారంభించారు.ఎంపీపీ అనసూయ,సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి,ఎంపీటీసీ బీరయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాయిలు, రైతు బంధు మండల అధ్యక్షుడు భూంరెడ్డి, విండో చైర్మన్ కమలాకర్ రావు,మండల కోఆప్షన్ మెంబర్ అల్తాఫ్,వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



లింగంపేట: మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు శ్రీరామనవమి సందర్భంగా బుధవారం వేసిన సీతారాముల వేషధారణ అందరిని ఆకట్టుకున్నారు. శిశుమందిర్ కమిటీ అధ్యక్షుడు కొత్త దుర్గయ్య మాట్లాడుతూ హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ శ్రీరామనవమి అని పేర్కొన్నారు.

స్వచ్ఛోత్సవ్ ర్యాలీ



కామారెడ్డి టౌన్: స్వచ్ఛోత్సవ ర్యాలీని కామారెడ్డిలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీ నుంచి ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ దేవేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం చూతము రారండి

- నేటి కల్యాణోత్సవానికి ముస్తాబైన ఆలయాలు
- 25 ఏళ్లుగా తిర్మలాపూర్‌లో శ్రీరామ దీక్ష



లింగంపేటలో ఉత్సవ విగ్రహాలు..



ఎల్లారెడ్డిలోని రామాలయం



బాన్సువాడ మండలం తిర్మలాపూర్‌లోని శ్రీరామచంద్రస్వామి ఆలయం



అచ్చంపేట రామాలయంలో పూజలు..



అచ్చంపేటలో పట్టు వస్త్రాలు ఇస్తున్న కిశోర్‌కుమార్



తాడ్వాయిలో విద్యుత్ వెలుగులతో ఆలయం..

సాక్షి, నెట్‌వర్క్: శ్రీరామ నవమి సందర్భంగా గురువారం ఉత్సవాలు నిర్వహించేందుకు జిల్లాలోని పలు ఆలయాలను ముస్తాబు చేశారు. దేవస్థానాల వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ మండపాల వద్ద పందిళ్లు వేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం అన్నసమాధారనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. బాన్సువాడ మండలం తిర్మలాపూర్ గ్రామంలో 26 ఏళ్ళుగా శ్రీరామ దీక్ష చేపడుతూ గ్రామస్తులు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. 1998లో తిర్మలాపూర్ గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయాన్ని ప్రారంభించారు. అదే ఏడాది ఉగాది పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన దివంగత జిన్న నారాయణ ఆధ్వర్యంలో 10 మంది శ్రీరామ దీక్షను ప్రారంభించారు. అప్పటి నుంచి 25 ఏళ్లుగా ప్రతి ఏటా గ్రామానికి చెందిన పలువురు దీక్ష చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఎల్లారెడ్డి పట్టణంలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఎడ్లబండ్ల ప్రదర్శన, ఏప్రిల్ 5న రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. లింగంపేటలో ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం అనంతరం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన చేపట్టనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. తాడ్వాయిలో శ్రీశబరి మాత ఆశ్రమం, ఎర్రాపహాడ్‌లోని శ్రీరాజరాజేశ్వరాలయం, నందివాడలోని హనుమాన్ ఆలయాలను ముస్తాబు చేశారు. భిక్కనూరులోని నగరేశ్వరాలయంలో సీతా రాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధానకార్యదర్శి గంగెళ్లి మధుసూధన్, కోశాధికారి కొడిప్యాక అంజనేయులు తెలిపారు. బాన్సువాడ మండలంలోని తిర్మలాపూర్‌లో సీతారామచంద్రుల కల్యాణోత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ జిన్న రఘురామయ్య వెల్లడించారు. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట, హసన్‌పల్లి, మహమ్మద్‌నగర్, కొమలంచ గ్రామాల్లోని రామాలయాలను ముస్తాబు చేశారు.

ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను దేవాదాయశాఖ డిప్యూటీ ఇంజినీర్ ఓం ప్రకాష్ బుధవారం పరిశీలించారు. మార్పులు, చేర్పుల గురించి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండలి వైస్ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డి టౌన్: శాసనమండలి వైస్ చైర్మన్, ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్‌ను బుధవారం కామారెడ్డి ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, కాళ్ళ గణేష్, నంద రమేష్, గజ్జెల భిక్షపతి, దుబ్బాక ప్రసాద్, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న విశ్రాంత శాస్త్రవేత్త కాళిదాస్

దోమకొండ: ఆయిల్‌పాం సాగుపై రైతులు దృష్టి సారించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌ఫెడ్ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ కాళీదాస్ అన్నారు. బుధవారం మండలంలోని అంచనూరులో రైతు గోవర్ధన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పాం పంట సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన నాలుగేళ్ల తర్వాత ఎకరానికి నాలుగు టన్నులకు పైగా దిగుబడి వస్తుందన్నారు. రైతులకు ఎకరాకు రూ.4200 ప్రోత్సాహం అందడమే కాకుండా 90 శాతం సబ్సిడీ లభిస్తుందని ఆయన తెలిపారు. రైతు లు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి బాగ్యలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారి విజయ్‌బాస్కర్‌రెడ్డి, రాజు, రామకృష్ణ, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సర్పంచ్ సమత, మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్, ఏడీఏ అన్నపూర్ణ, పామాయిల్ కంపెనీ జనరల్ మేనేజర్ పవన్, ఎండీ నవీన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పవన్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



సమావేశమైన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కామారెడ్డి అర్బన్: జనాభాకు అనుగుణంగా చట్ట సభల్లో రిజరేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యు.నాగరాజగౌడ్ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నాగరాజగౌడ్ మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా చైతన్యం చేసే కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సమావేశంలో బీసీ సంఘం ప్రతినిధులు నీల నాగరాజు, సందీప్‌కుమార్, ఎం.లక్ష్మి, మోహనాచారి, డి.నారాగౌడ్, సీహెచ్.రాజయ్య, కేశవాచారి, మహేష్, లక్ష్మాగౌడ్, రాజేందర్, మాయ ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, వినయ్, భరత్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో 'కంటి వెలుగు'లు



కంటి పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్

నిజాంసాగర్: కంటి సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో కంటి వెలుగు కార్యక్రమం వెలుగులు నింపుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ పేర్కొన్నారు. కంటి పరీక్షల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ఇంటి ముంగిటే పరీక్షలు చేయడంతో పాటు అద్దాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించిన అనంతరం ఆమె కంటి పరీక్షలు చేయించుకొని అద్దాలు తీసుకున్నారు. అంతకుముందు పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఇద్దరికి బీఆర్‌ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్ దఫేదార్ బాలమణి, ఉమ్మడి జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, డాక్టర్ రోహిత్, నాయకులు దుర్గారెడ్డి, సత్యనారా యణ, గంగారెడ్డి, గైని. విఠల్, మనోహర్, వాజిద్‌అలీ, సంగమేశ్వర్‌గౌడ్, లక్ష్మినారాయణ, రాములు, అబ్బల్, రామాగౌడ్ పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని దేమికలాన్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఫౌరాజు ప్రారంభించారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఉప సర్పంచ్ ఇందిర, ఎంపీటీసీ నర్సవ్వ పాల్గొన్నారు.

అన్ని వర్గాలను ఆదుకుంటాం



విప్‌ను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

భిక్కనూరు: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు బుధవారం గంప గోవర్ధన్‌ను కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



పరీక్ష ప్యాడ్లతో పాల్కంపేట ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు



గాంధారి పాఠశాలలో..



నర్సన్నపల్లి ఉన్నత పాఠశాలలో..



ఎల్లారెడ్డిలో..



బొల్లారంలో..



తాడ్వాయి కస్తూర్బాగాంధీ పాఠశాలలో..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలోని పలు పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు దాతలు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. లింగంపేట మండలం పొల్కంపేట ఉన్నత పాఠశాలలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల, అదే విధంగా ఎల్లారెడ్డిలోని మోడల్ స్కూల్, గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు రామలక్ష్మణ్‌పల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ రామ్‌సింగ్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కామారెడ్డి మండలం నర్సన్నపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల బీజేపీ నాయకులు, నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం హైస్కూల్ విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు సాయిలు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. తాడ్వాయి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు కామారెడ్డి జిల్లా బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు శ్రీధర్ పరీక్షా సామాగ్రిని అందజేశారు.

అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలి



ఎల్లారెడ్డి: ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పని చేసి ఎల్లారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కుడుముల సత్యనారాయణ అధ్యక్షతన 2023–2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. రూ.42.45 కోట్ల బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ చౌరస్తా నుంచి పోసన్‌పల్లి గేట్ వరకు డబుల్ రోడ్, డివైడర్ నిర్మాణం, ఆర్‌అండ్‌బీ కార్యాలయం, గెస్ట్ హౌస్ కోసం స్థల కేటాయింపు, పెద్ద చెరువు సుందరీకరణకు విద్యుత్ లైట్ల ఏర్పాటు తదితర పనులకు సంబందించి తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, వైస్ చైర్మెన్ సుజాత, కౌన్సిలర్లు శ్రీకాంత్, నీలకంఠం, రాము, సాయిలు, శ్రీనివాస్, విజయలక్ష్మి, భూదేవి, బాలమణి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



లింగంపల్లి పాఠశాలలో సమావేశమైన విద్యార్థులు

కామారెడ్డి రూరల్: కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పదో తరగతి విద్యార్థులకు మండలంలోని క్యాసంపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. టీచర్లు నరసింహారావు, అఖిల్ హుస్సేన్, సురేందర్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని హెచ్‌ఎం కృష్ణారెడ్డి కోరారు.

లింగంపేట: విద్యార్థులు తాము చదివే అంశాల్లో మెలకువలు పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి రామస్వామి సూచించారు. బుధవారం లింగంపల్లి(ఖుర్దు) ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండలంలోని కొమలంచ, తున్కిపల్లి, జుక్కల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



పోసాన్‌పల్లిలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

ఎల్లారెడ్డి: సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి పోసాన్‌పల్లిలో నిర్వహించిన అవగాహన సమావేశంలో సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, లింగంపేట ఎస్సైలు గణేష్, శంకర్ పాల్గొన్నారు.

బిచ్కుంద: మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో బుధవారం ఎస్సై శ్రీధర్‌రెడ్డి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాట్సాప్‌లలో తప్పుడు సమాచరం ఇస్తూ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేసి బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు.

సంక్షిప్తం

టీడీపీ ఆవిర్భావ వేడుకలు

తాడ్వాయి: మండలంలోని చిట్యాల, క్రిష్ణాజివాడి గ్రామాల్లో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం కో ఆర్డినేటర్ ముడెగాం మహేష్, నాయకులు కమ్మరిరాజు, కాశీం అలీ, గంగారెడ్డి, మహేష్, జక్కుల గంగారెడ్డి, రుద్రంగి, పురుశోత్తం, లక్ష్మన్, మేరేవెంకటి, భాగయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు యువకులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకటి పాల్గొన్నారు.

రైతుల సహకారంతో సంఘం అభ్యున్నతి

నిజాంసాగర్: రైతుల సహకారంతోనే సహకార సంఘం అభ్యున్నతిలో ముందుకెళ్తోందని అచ్చంపేట సొసైటీ చైర్మన్ కయ్యుం నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం అచ్చంపేటలో సొసైటీ మహాజన సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గారెడ్డి, గైని. విఠల్, మనోహర్, రమేష్‌గౌడ్, సత్యనారాయణ, సీఈవో సంగమేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

దళిత బంధుతో ఆర్థికంగా ఎదగాలి

నిజాంసాగర్: దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబాలు స్వయం ఉపాధి పొంది వ్యాపార పరంగా అభ్యున్నతి సాధిస్తున్నారని ఉమ్మడి నిజామాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. బుధవారం మండలంలోని మహమ్మద్‌నగర్‌లో దళిత బంధు పథకం మంజూరైన కోళ్ల ఫారం షెడ్లను ఆయన ప్రారంభించారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన

భిక్కనూరు: మండల కేంద్రంలోని వనదుర్గ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కుమ్మరుగల్లి నుంచి ఎడ్లబండ్లు ప్రదర్శనగా వెళ్లాయి.

బాలిక అదృశ్యం

ఎల్లారెడ్డిరూరల్: మున్సిపాలిటి పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై గణేష్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

అంబేడ్కర్ విగ్రహానికి రంగులు వేయాలి

బాన్సువాడ: అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు రంగులు వేయించాలని దళిత హక్కుల సమితి అధ్యక్షుడు అయ్యాల సంతోష్ బుధవారం ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.

విమర్శలు చేయడం మానుకోవాలి

బాన్సువాడ: ప్రతి పక్ష నాయకులపై స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కాసుల బాల్‌రాజ్ సూచించారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీపీ

రామారెడ్డి: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఎంపీపీ దశరథ్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామన్నారు.

సామూహిక సీమంతాలు

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అన్నాసాగర్ అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది దుర్గ, పద్మ, సుధ, రేఖ తదితరులు పాల్గొన్నారు.